AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

సర్క్యులర్ నెం.25/ఎస్.పి/తెలంగాణ తేది: **29-07-2020**

## భగవాన్ శ్రీ సత్యసాయి దివ్య అవతరణ వేడుకలు – దీక్షా సాధనలు

ఆత్మీయులైన జిల్లా/కార్య నిర్వాహక అధ్యక్షులకు సాయిరాం!

మన ప్రియతమ భగవాన్ **95**వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని, రాష్ట్ర ఆధ్యాత్మిక విభాగము వారు తయారుచేసిన **95** రోజుల నిత్య దీక్షా సాధన వివరములను దీనితో పొందు పరచడమైనది. ఈ ప్రతిని జిల్లాలో గల ప్రతి సమితి మరియు భజన మండలికి చేరవేసి ప్రతి సభ్యుడు/సభ్యురాలు యధాశక్తి పాల్గొనేలా ప్రోత్సహించగలరు.

ఈ **95** రోజుల నిత్యదీక్షలు ఆగష్టు నెలలో **15** వ తేదీ లోపు మీకు అనుకూలమైన రోజున ప్రారంభించి, స్వామి వారి పుట్టుపండుగ అనగా **23/11/2020** కు కనీసము **4, 5** రోజుల ముందుగా ముగించగలరు.

స్వామి భక్తులమైన మనం నిత్య దీక్షా పరులము. అయినప్పటికి మన ఆధ్యాత్మిక సాధన పురోగతికి దోహదపడు ఇట్టి సాధనలను భక్తి, శ్రద్ధలతో చేపట్టి, ఆచరణయుక్తముగా నిర్వహించి, భగవానుని దివ్యకృపకు పాత్రులుకాగలరని మనవి చేస్తున్నాను.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్

ఓం శ్రీ సాయిరాం

## శ్రీ సత్యసాయి సేవాసంస్థలు,
## తెలంగాణ రాష్ట్రం




భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య
శ్రీచరణములకు 95వ జన్మదినోత్సవ సందర్భముగా
ప్రేమతో సమర్పించు సాధనా సుమ మాల

# ముందు మాట

విజ్ఞులు, ప్రాజ్ఞలగు
సాయి భక్త కోటికి, ఆత్మీయ సాయిరాం !

భగవానుని ఆపార దయా విశేషం వల్ల అపురూపమైన జీవన శైలిని అలవరచుకుని, దైనందిన కార్యక్రమములను క్రమశిక్షణతో జరుపుకుంటున్నాము.

స్వామి అవతరించి, "తన పేరనున్న సంస్థలను మనకిచ్చినది, మనలో ఉన్న నిజతత్వము తెలుసుకొనుట కొరకే" అని అనేక మార్లు మనకు తెలియజేసారు. మోక్షకారక అంశములైన నామ స్మరణ, నగర సంకీర్తన, సత్సంగ, సేవాదులు సర్వసాధారణ నిత్యకృత్య విషయములుగా బాహ్య విషయ ఆసక్తుల వలన మారిపోవుటచే అంతర్ముఖులమై పరమాత్మ ప్రసాదించు పరమానందభరితమైన "స్వస్వరూపమును" కొందరము అనుభవించ లేకున్నాము. (బిందువులనే కోరుచుండిన ప్రవాహమేరీతి ప్రాప్తించును?... 'స్వామి') కానీ, ఈ బిందు పరిధులుదాటి ప్రవాహ అనుగ్రహ సముద్రంలో తేలియాడుచున్న సోదర సోదరీ భక్తులు ఎంతోమంది మన మధ్యలో ఉండటం కూడా మన అదృష్టం.

"స్వామి వారి దివ్యానుగ్రహ కిరణముల" కొరకు పరితపించే వారికి, ప్రధానముగా నాలుగు ప్రాధమిక సాధనాంశాలు అవసరమని పెద్దలు చెప్తూ ఉంటారు. ఈ సాధనా చతుష్టయమే 1. వివేకము 2. వైరాగ్యము 3. షట్ సంపత్తి (శమము, దమము, తితీక్ష, ఉపరతి, శ్రద్ధ, సమాధానము) 4. ముముక్షత్వము. వీటిని సాధించు నిమిత్తము, మరియు సాధనా పరముగా అనుష్ఠించి, స్వామి ప్రవచించిన బాటలో ప్రయాణం సుగమం చేసుకునేందుకే ఈ ప్రణాళిక అని గమనించ గలరు.

సాధారణముగా మనమందరము నిర్వహిస్తున్న, పాల్గొనుచున్న కార్యక్రమములనే '**సాధనా**' పరంగా "**స్వస్వరూప జ్ఞాన దీక్ష**" గా ఈ కాలమును సద్వినియోగ పరచుకొనవలెను.

ఒకానొక సమయము లో స్వామి తో ఒక భక్తుడు : "స్వామీ ! ఇప్పుడు మేము ఈ మమకార, అహంకార వాసనల నుండి దూరము కావలెనన్నమాట?" అని ఆడిగిన ప్రశ్నకు 'స్వామి'" "అన్నమాటేమిటి? అక్షరాలా కావలెను. ముమ్మాటికీ కావలెను. లేనిచో, ఈ మురికి గుంటలోనే ఈతలాడుదువా? అట్లైన, అనుగ్రహించుట ఎందులకు? అనుగ్రహము కావలెనన్న తప్పక ప్రయత్నించు ...

... ఇప్పుడా అనుగ్రహము అనవసరమే అనిపించిననూ, ఇంకా కొంత కాలమునకో, ఇంకా కొన్ని జన్మలకైననూ, వానిని (అనుగ్రహ కిరణములను) ఆశ్రయించక తప్పదు. ఎన్నటికో ఆ పనులు జరుపుట ఎందుకు? అంతవరకూ ఈ బాధలు పొందుట ఎందులకు? సాధ్యమైనంత త్వరలోనే పవిత్రత పొంది **ముముక్షువు** ఎందుకు కాకూడదు? ఈ నిముషము నుండియే శాంతముగా ప్రయత్నించుము" అని (సం.ని. ప్రబోధ-9 లో) సూచించినారు. ఇదే విధముగా వివేక, వైరాగ్యములనూ (సందేహ నివారిణి, ప్రబోధ-10 లో) శమదమాది షట్ సంపత్తినీ (సందేహ నివారిణి, ప్రబోధ-11 లో) వివరించారు.

భగవాన్ విశేష కృపతో సంస్థ సభ్యుల అర్హతలతో 'మోక్షాపేక్ష' విషయాన్ని తొలి అర్హతగా ప్రవచించారు. మిగిలిన మూడు సాధానాంశములనూ '**శ్రీవారి నవసూత్ర ప్రవర్తనా నియమావళి**' లో పొందుపరచి వాటిని నిత్య అనవరత సాధనగా సూచించారు. ఇంతేగాక అష్టాంగయోగ విశేషములు కూడా సాయి భక్తుల దినచర్యలో భాగమవటం సాయి భక్తులకు స్వామి ప్రసాదించిన భాగ్యము.

గోడనున్న చిత్ర పటము చూచు విధమున కాక విచారణతో వీక్షించి ఈ సత్యాలను అవగతం చేసుకునే '**ఈ సాధనా ఫలితమే స్వస్వరూపజ్ఞానం**'. విశేషమేమిటంటే 'ఇంద్రియములద్వారా విషయ గ్రహణము ఆగినప్పటికీ విషయములమీద ఆసక్తి వెంబడిస్తూ ఉంటుంది'. (వేదాంత పంచదశి). అట్టి ఆసక్తి ఉపశమనం కోసమే ఈ సాధనలు.

2020 ఆగష్టు నెల నుండి స్వామి పుట్టుపండుగ వరకు (95 రోజులకు తగ్గకుండా) జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశములను ఎట్టి పరిస్థితులలోనూ అతిక్రమించకుండా, జత చేసిన విషయములలో వాటిని అంశమునకు రెండుకన్నా తక్కువ కాకుండా ఒకదీక్షగా అన్యమనస్కంగా కాక అమనస్కులై చేపట్టగలరు.

**స్వరూప జ్ఞాన మనునది 'గమ్యము', దానిని చేరుటయే సాధన 'లక్ష్యము' ... స్వామి. (సందేహనివారిణి-ప్రబోధ-17).**

శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, తెలంగాణ రాష్ట్రం
P. వెంకట్రావు,
రాష్ట్ర అధ్యక్షులు

# నిత్య ప్రభాత సాధన

| క్ర | కార్యక్రమములు | ని.లు |
|---|---|---|
| 1, | గం. 5.00 లకు ౨1 సార్లు ఓంకారము | 6 |
| ౨. | సుప్రభాతము | 6 |
| 3. | జ్యోతి ధ్యానము | 15 |
| 4. | ఓం శ్రీ సాయిరాం — మంత్ర జపము ౨౭ సార్లు | 3 |
| 5. | శ్రీ సత్యసాయి అష్టోత్తరము | ౭ |
| 6. | గాయత్రి మంత్రపఠనం ౨౭ సార్లు | ౯ |
| ౭. | లిఖితనామ జపము 36 సార్లు | 10 |
| 8. | అసతోమా సద్గమయా... | 1 |
| ౯. | మంగళ హారతి ... | 3 |
| | మొత్తము సమయము ఒక గంట | 60 |

# వివేకం

## నిత్యం – అనిత్యం

1. స్వామితో జీవించుట (Living with SAI) అనుభవైకము చేసుకొనుట.

2. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరము "రుద్రం" పారాయణ చేద్దాం ... స్వామి అన్నారు "రుద్రం చదివితే భద్రంగా ఉంటారు" అని.

3. "సాయినీడ" పథకంలో భాగంగా 95 మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకొనుట.

4. ఇంటినుండి బయటకు వెళ్ళు ప్రతిసారి స్వామివారి రూపమునకు నమస్కారము చేసి, స్వామి వారి ఆశీస్సులు తీసికొనుట.

5. తిరిగి ఇంటికి వచ్చిన తరువాత స్వామివారికి ధన్యవాదములు తెల్పు అలవాటు చేసుకొనుట.

6. ప్రతి రాత్రి నిద్రించుటకు ముందు ఆ రోజంతా మంచిగా గడిపించినందులకు స్వామికి ధన్యవాదములు తెలుపుకొనుట.

7. నిత్యం స్నానము ఆచరించునపుడు గంగానామము, గాయత్రిమంత్రం జపించుకొనుట.

8. కుటుంబ సభ్యులతో ... కుటుంబ భజనలు నిర్వహించుకొనుట.

9. స్వామివారి జయంత్యోత్సవం కొరకు ముందు రోజు నుండి తమ ఇండ్లను అలంకరించుకొనుట. ఆరోజు ఉదయం ఇంటిలో అఖండజ్యోతి వెలిగించుకొని 24 గంటలు నిరాటంకముగా వెలుగునట్లు ఉంచుట.

10. శ్రీ సత్యసాయి అష్టోత్తరశతనామ సౌందర్యము – పారాయణం ... పారాయణం పూర్తి చేసి 95 జ్యోతులతో హారతి ఇద్దాము.

11. అఖిల భారత మహిళా దినోత్సవము జరుపుకొనుట. (19-11-2020) (జాతీయ/రాష్ట్ర ఆదేశముల మేరకు మాత్రమే)

12. శ్రీ సత్యసాయి రథోత్సవం నిర్వహించుదాము లేక పల్లకీసేవలు చేద్దాం. (జాతీయ/రాష్ట్ర ఆదేశముల మేరకు మాత్రమే).

13. ఇంటి వద్ద రోజా ఉదయం, సాయంత్రం దీపం వెలిగించుదాము

14. మామిడి తోరణాలతో అలంకరణ చేద్దాము.



# వైరాగ్యము

(అనిత్యము పై సహజ విరక్తి)

15. ప్రశాంతి నిలయమునకు ప్రశాంతి సేవలు చేయుటకు వెళ్ళుట లేదా ఇంటి పరిసరములను పరిశుభ్రం చేసుకొనుట.

16. నవంబరు 23వ తేదీన, ఆ రోజు పుట్టిన శిశువులకు నూతన వస్త్రములతో స్వామి ఆశీస్సులు అందించుట. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

17. శ్రీ సత్యసాయి జాతీయ నారాయణ సేవలో పాల్గొని ... ప్రతి రోజు బియ్యం, ఆహారదినుసులు తీసి ప్రత్యేకించుట.

18. ప్రతి ఒక్కరూ ... ఒక్కొక్కరికి — **'శ్రీ సత్యసాయి వాహిని'** పుస్తకమును బహుకరించుట.

19. దుష్టులకు దూరంగా వుండడం : వారి మాటలకు మౌనమే సమాధానం.

20. మన అందరి తల్లి, తండ్రి, గురువు, దైవమూ అయినటువంటి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి జీవితచరిత్ర సాధ్యమైనంతగా నూతనంగావచ్చు భక్తులకు అందచేయుట.

21. బీద ఆటో రిక్షా డ్రైవర్లకు రక్తపరీక్షలు చేసి వైద్యం అందించుదాము. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

22. బీద కార్మికులకు చెప్పులు, బట్టలు అందించుట. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

23. సాయి ప్రోటీన్ ఫుడ్ తయారు చేసి గ్రామములోని ప్రభుత్వ అంగన్‌వాడీల్లోని పిల్లలకు అందించుట. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)


24. అక్టోబర్ 20వ తేది అవతారప్రకటన దినోత్సవం, రథోత్సవం, ప్రత్యేక సేవలు. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

25. సేవలో పాల్గొన్నపుడు విధిగా నామస్మరణ చేయుట. "దిల్ మే రామ్, హాత్ మే కామ్".

26. స్థానిక గ్రంధాలయమునకు, హాస్టల్స్ కు 'శ్రీ సత్యసాయి సాహిత్యము' అందజేయుట మరియు 'సనాతన సారథి' వచ్చునట్లు చేయుట.

27. వైద్యశాలలు సందర్శనం, రోగులకు సేవలు చేయుట. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

28. ఆదివారాలు సేవలో పాల్గొనుట. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)



# శమము

## ( మనోనిగ్రహము)

౨౯. ద్వంద్వములను సమానముగా భావించి, ఏది జరిగినా అది స్వామి వారి సంకల్పముగా భావించి అనుభవముతో కూడిన (అనుభవైక) సాధనకు ప్రయత్నము చేయుట.

30. పొదుపు, కోర్కెలపై అదుపులను పాటించుట.

31. నిత్యం 30 నిముషముల పాటు మౌనం పాటించుట. (వాచక తపము)

3౨. ప్రతిరోజా ఏదో ఒక సమయంలో (నిదుర లేవగానే చేస్తే మంచిది) ప్రశాంతి నిలయంలో దివ్య రూప మానసిక దర్శనము చేసుకొనుట.

33. నిత్యం పూజ చేయుట (అష్టోత్తర శతనామ పారాయణము).

34. నిత్యం మానసిక పూజ, ప్రశాంతి ప్రదక్షిణ చేసుకొనుట.

35. అరిషడ్వర్గములను మనో నిగ్రహముచే జయించుట. ఏకాంతములో 'ఓంకారము' తో మనసును జయించుట.



# దమము

(ఇంద్రియ నిగ్రహము)

36. షోడశోపచార పూజా విధాన శిక్షణా తరగతులు నిర్వహించుట.

37. యువతచే వారి వారి తల్లిదండ్రులకు పాద పూజలు నిర్వహింపచేయుట.

38. నిత్యం మితంగా మాట్లాడడం అలవరచుకొనుట.

39. ఇతరుల గురించి వారి పరోక్షంలో చెడుగా మాట్లాడకుండుట.

40. సినిమాలు, టీవీలు చూడటం తగ్గించుకొనుట.

41. నిత్యం సాత్వికాహారం బ్రహ్మార్పణం చేసి భుజించుట.

42. నిత్యం నగర సంకీర్తనలో పాల్గొనుట. నగర సంకీర్తనకు వీలు కానిచో ఇంటిలోనే భజనలు చేసి హారతి ఇచ్చుట. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

43. నాలుకతో చేయు పాపముల నుండి దూరముగా ఉండుట. (అసత్యం, పరదూషణ, అతి భాష వంటివి)

44. దేహము చేయు చెడు పనులు నుండి దూరముగా ఉండుట.

45. ఇంద్రియములను నిగ్రహించు కొనుట సులభమే, కానీ ఇంద్రియ విషయాసక్తులకు దూరముగా ఉండడం అలవరచుకొనుట.

# తితీక్ష

(ఆధ్యాత్మిక  విషయాల పై అపురూప ఆసక్తి)

46. ఉదయం నిదుర లేచిన వెంటనే 5 నిమిషాల సమయము మనకు ఇష్టమైన నామమును (స్వామివారి) స్మరిస్తూ, ఆ రూపము పై ధ్యానము చేస్తూ సుర్యోదయమును అహ్వానించుట.

47. ప్రేమయే మానవుని ప్రాణముగా భావించుట.

48. ప్రతి రోజూ, ఆ రోజంతా దైవము యొక్క రూప నామములను మనకు తోడుగా, మార్గ దర్శకాలుగా మరియు ఆ దైవమునే సంరక్షకునిగా ఆస్వాదిస్తూ, అనుభవించుట.

49. 25  మందిని సనాతనసారధి చందాదారులుగా చేర్పించుట.

50. అన్ని సమితులలో, భజన మండలులలో, ఎంపిక చేయబడిన GSMY గ్రామాలలో ఓంకారం, సోహం, జ్యోతి ధ్యానం శిక్షణా తరగతులు నిర్వహించుట. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

51. నిత్యమూ సాయి గాయత్రి మరియు వేద గాయత్రి పఠనము.

52. భజన మండలి లోని సభ్యులను సనాతనసారధి చందాదారులుగా చేర్చుట.

53. సామూహిక 'శ్రీ సత్యసాయి వ్రతములు' జరిపి, నిష్ఠాగరిష్టులైన వేద పండితులను ఆహ్వానించి, వారిచే అధ్యాత్మిక ఉపన్యాసములు ఇప్పించి సత్కరించుట. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే).

54. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 95 వ జన్మదిన వేడుకలు (నవంబరు 23 తేదీ న)

a. "స్వామివారి" జన్మ దిన వేడుకలు జరుపుకొనుట.

b. ఉదయం శ్రీ సత్యసాయి వ్రతము.

c. నారాయణ సేవ : అవకాశమును బట్టి నారాయణులకు నూతన వస్త్రములు అందించుట, ప్రసాదము.

d. బాల వికాస్ బాలబాలికలచే సాంస్కృతిక కార్యక్రమములు.

e. యువతచే సంగీత విభావరి, ఉయ్యాల ఉత్సవము.

f. బహుమతి ప్రధానము, బాణసంచా

g. 95 జ్యోతులతో మహామంగళహారతి.

(వీలు అవకాశముల బట్టి గృహములలో కానీ సామూహికముగా కానీ జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే నిర్వహించుకొనగలరు)

55. 95 భజన సంకీర్తనలతో నామ సంకీర్తన చేయుట.

లేదా

95 నిముషములు నామ సంకీర్తన చేయుట.

లేదా

95 గంటలు నామ సంకీర్తన చేయుట.

(జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

56. నిత్యం ‘ఓంకారం’ 21సార్లు జపించుట.



# ఉపరతి

(అనవసర విషయాలకు దూరంగా ఉండటం)

57. ప్రతినిత్యం నవసూత్ర ప్రవర్తనా నియమావళి అంశాలను విధిగా పాటించుట.

58. నిత్యం శ్రీ సత్యసాయి సాహిత్యపరన సందేశమును ఆచరించుట.

59. ఆత్మను అనుభవింప కోరిన, విషయ సుఖములు విడిచిపెట్టుట.

60. సత్యమే సర్వులను రక్షించు సర్వేశ్వరుడని నమ్ముట.

61. జీవహింసకు దూరముగా ఉండుట.

62. స్వార్థము విడిచి ఉండుట.

63. గర్వమును తీయని విషముగా నమ్ముట.

64. చెడుపనులు చేయుటలో మనసు యొక్క వేగమును తగ్గించుకొని ఉండుట.

65. ఉన్నవారిని చూచి ఓర్వలేనితనము విడిచిపెట్టుట.

66. మనలను పొగడు వారిని, తెగడు వారినీ ఒకేలాగ భావించుట.

67. బాధ కలిగించు విషయములపై ఆసక్తి చూపకుండుట.



# శ్రద్ధ

## (విశ్వాసం)

౬౮. ప్రతిరోజూ వేదము వల్లె వేయుట/ కనీసము వినుట. (ఏకాగ్రతయే శ్రద్ధ)

౬౯. నిత్యం భజనలో పాల్గొనుట.

౭౦. 31/7, 14/8 తేదీలలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే) (గ్రామ సేవ మహా యజ్ఞ గ్రామములలో కూడా) చేయుట.

౭౧. ప్రతి శుక్రవారము - లలితా సహస్రనామ పారాయణ చేయుట.

౭౨. గ్రామాలలో, పట్టణాలలో ఇంటింటా 'శ్రీ సాయిరామ నామ జప యజ్ఞ కలశ స్థాపన'. (తండులార్చన)

73. మంగళ వారం "హనుమాన్ చాలీసా" పారాయణ 3 సార్లు కాని, 11 సార్లు కాని వారి వారి అవకాశమును బట్టి పఠించుట.

74. రోజుకొక 'శ్రీ సత్యసాయి పద్యసూక్తి' ని నేర్చుకుని ఆచరణలో ఉంచుట.

75. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క కొత్తవారిని సనాతనసారథి మాస పత్రికను చదివేలా సమాయత్త పరచుట.

76. ప్రతి గ్రామము నుండి కనీసం ఒక్కరిని (పురుష/స్త్రీ/యువతను) పర్తియాత్రకు సమాయత్తపరచుట. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

77. స్వీయ వికాసము, శ్రీ సత్యసాయి జీవిత అంశములపై యువతకు క్విజ్ నిర్వహించుట. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

78. పాఠశాల, కాలేజీ విద్యార్థులకు వ్యాసరచన (ఎస్సే రైటింగ్) మరియు ఉపన్యాస పోటీలు గ్రామములలో నిర్వహించి నవంబరు 23న బహుమతులు అందజేయుట. (వారి పాఠశాల, కాలేజీలలోనే అందరి సమక్షములో) (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

79. తపోవనం పారాయణ (వీలైనన్ని సార్లు ఈ దీక్షా కాలములో) చేయుట.

80. రోజా స్వామివారి "సందేహ నివారిణి" పఠనము ద్వారా స్వాధ్యాయం చేయుట.

81. ఇంటింటా నామ సంకీర్తన : 95 ఇండ్లలో నిర్వహించుట. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

82. 95 రోజులూ కూడా ఒక్కొక్క వాక్యవిభూతిని మందిరం ప్రాంగణములో నోటీస్ బోర్డ్ లో వ్రాయుట. (ప్రతివారూ నోట్ చేసుకుని నేర్చుకొనే నిమిత్తం) (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

83. వినాయక చవితి పండుగ సందర్భంగా 9 రోజులూ ఉదయం పూజ, సాయంత్రం భజనలు చేయుట. వినాయక పందిళ్ళలో బాలవికాస్ విద్యార్థులచే అధ్యాత్మిక కార్యక్రమములు నిర్వహించుట. (ఆగస్టు 22 వ తేదీ నుండి ఆగస్టు 30వరకు) (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

84. 'దేవీ నవరాత్రులు' 9 రోజులు ఆయా సేవలు. (17/10 నుండి 25/10వరకు) : ప్రతి రోజూ ఉదయం కుంకుమ పూజలు, సాయంత్రం భజన, ప్రత్యేక సేవలు "జగత్ ప్రసూతికా సేవ", "పుత్రికా సేవ", "పాత్రికా సేవ", "జగత్ మాతృకా సేవ", "భాగీరథీ సేవ", "గృహలక్ష్మి సేవ", "అన్నపూర్ణ సేవ", "బాలసేవ", "వధూటికా సేవ" (ఒక్కొక్కరోజు ఒక్కొక్క సేవ) (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

85. సామూహిక ఉపనయనములు, అక్షరాభ్యాసములు, వివాహములు నిర్వహించుట. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

# సమాధానము

## (సర్వస్య శరణాగతి)

86. నిత్యం ఒక ఆకర్షణీయమైన పూలమాలను స్వామివారికి సమర్పించుట. ప్రేమయే పరమాత్మ అన్న విశ్వాసం పెంచుకొనుట.

87. ఏపని ప్రారంభించినా ... మొదలు పెట్టేముందు సాయిగాయిత్రి జపించుట.

88. కోపమును మౌనంతో జయించుటకు ప్రయత్నం చేయుట.

89. నిత్యం జపం (నామ జపం 21 సార్లు, సోహం జపం 10సార్లు). లిఖిత నామ జపం (త్రికరణశుద్ధిగా వీలైనన్నిసార్లు)

90. ఆధ్యాత్మిక పురోగతి కొరకు విధిగా జ్యోతి లేదా మూర్తి ధ్యానము చేయుట. స్వీయ సాధన చాల ముఖ్యము.

౯1. నిత్యం శ్రీ సత్యసాయి బాబా వారి సాహిత్యపఠనం 30 నిముషాలు పఠనము చేయుట. నిత్యం సుప్రభాతం పఠించుట.

౯2. (ఇంటిలోనే) రాష్ట్రములో వివిధ మాధ్యమాల ద్వారా నిర్వహింపబడుతున్న కార్యక్రమములలో పాల్గొనుట.

౯3. మహా నగర సంకీర్తనలు అతి వైభవముగా నిర్వహించుట. (జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశముల పరిధులలో మాత్రమే)

౯4. ఆనంద ప్రాప్తికి భగవన్నామ స్మరణయే శరణ్యమనీ, అట్టి స్మరణకు మందిరములే ప్రధానములనీ తెలుసుకొని మందిర ప్రాముఖ్యతను గుర్తించుట.

95. తెలియక చేసిన పాపములు చిన్నవైననూ
పరితపించడం అలవరచుకొనుట.

# ముముక్షత్వం

## (మోక్షాపేక్ష)

**లోక వాంఛలు వదలి స్వస్వరూపము**
**తెలుసుకొనుటయే ముముక్షత్వం**





సమస్త లోకాః సుఖినో భవంతు